తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శనివారం 09 - 05 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 5

# రాష్ట్రంలో కలిసి పనిచేస్తున్న కాంగ్రెస్, బీజేపీ

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్‌రెడ్డి



- బీఆర్ఎస్ లీడర్లపై కాంగ్రెస్ పెడుతున్న కేసులు, బీజేపీ చేస్తున్న దాడులే నిదర్శనం
- రైతులను ప్రభుత్వం ఆగం చేస్తుందని మాట్లాడితే కేటీఆర్‌పై కేసులా
- బండి సంజయ్ చిల్లర మాటలు మాట్లాడటం సిగ్గుచేటు
- కేసులు, దాడులు కాదు.. రైతుల ధాన్యం కొనండి

**ప్రజావారధి/మోత్కూరు**

రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కలిసి పని చేస్తున్నాయని, ప్రజాపాలన పేరుతో రాక్షస పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ వంత పాడటమే అందుకు నిదర్శనమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ రైతు సభలో మాట్లాడిన కేటీఆర్‌పై కేసులు పెట్టడం, హుజూరాబాద్‌లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌పై బీజేపీ నాయకులు చేసిన దాడితో ఆ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయన్నది ప్రజలు గమనిస్తున్నారన్నారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచుతుందని, ధాన్యం కొనకుండా ఇబ్బందులు పెడుతున్నారని, సాగునీరు ఇవ్వడం లేదని, రైతుబంధు లాంటి పథకాలు ఎగ్గొడుతున్నారని వరంగల్ రైతుసభలో మాట్లాడిన కేటీఆర్‌పై కేసులు ఎలా పెడతారని, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌పై బీజేపీ నాయకులు దాడిచేస్తే ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్రమంత్రి పదవిలో ఉండి బండి సంజయ్ చిల్లర మాటలు మాట్లాడటం సిగ్గుచేటని, డ్రగ్స్‌పై మాట్లాడుతున్న సంజయ్ కేంద్ర హోం సహాయమంత్రి పదవిలో ఉండి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఆయన మాట్లాడిన చిల్లర మాటలను ఖండించిన బీఆర్ఎస్‌పై దాడులు చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రమంత్రి బండి సంజయ్ కలిసి బీఆర్ఎస్ లీడర్లపై చేస్తున్న దాడులు, పెడుతున్న కేసులతో ఆ రెండు పార్టీలు ఎంతగా కలిసి పనిచేస్తున్నాయో ప్రజలకు కళ్ల ముందు కనిపిస్తుందన్నారు. కేంద్రమంత్రిగా బండి సంజయ్ రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు చేసిన మేలేమిటో, తెచ్చిన నిధులేమిటో చెప్పాలని, ప్రజలకు మంచి చేయడం చేతగాక డ్రగ్స్, మతం మాటున డైవర్ట్ రాజకీయాలు చేయడం ఆయన చిల్లర రాజకీయాలకు నిదర్శనమన్నారు. దాడులు, కేసులతో భయపడే ప్రసక్తే లేదని, తాము ప్రతిదాడులు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, కానీ అది మా విధానం కాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్, బీఆర్ఎస్‌పై మీరు వాడిన భాషకు మీలాగా కేసులు పెట్టాలంటే ఒక్కరు కూడా బయట తిరిగేవారు కాదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, రైతులకు చేసిన మోసాలపై బీఆర్ఎస్ ప్రశ్నిస్తూనే ఉంటుందని, దాడులు చేసి కేసులు పెడతామంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు మీకు వాతలు పెట్టడం ఖాయమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో నెల రోజులవుతున్నా ధాన్యం కొనకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అకాల వర్షాలతో ధాన్యం దెబ్బతింటుందని కంటిమీద కునుకు లేకుండా రైతులు మానసిక వేదనకు గురవుతున్నారని, బీఆర్ఎస్ లీడర్లపై దాడులు చేసి, కేసులు పెట్టడంలో కలిసి పనిచేస్తున్న కాంగ్రెస్, బీజేపీ ఆ శ్రద్ధ ఏదో ధాన్యం కొనడంలో చూపించాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, బీఆర్ఎస్ మోత్కూర్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, జంగ శ్రీను, అడ్డగూడూర్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు కొండా సోంమల్లు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, బీఆర్ఎస్ బీసీ విభాగం మండల అధ్యక్షుడు పానుగుల్ల విష్ణుమూర్తి, మద్రి అనిల్, కూరెళ్ల పరమేష్, పొన్నెబోయిన మత్స్యగిరి, సదువాసి రాజు పాల్గొన్నారు.

ప్రజావారధి
తెలంగాణ
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక





- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి
- వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి

## రైతులు ఇబ్బందులు పడుతుంటే..

# వారోత్సవాల పేరుతో పండుగలా

### సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

**ప్రజావారధి/మోత్కూరు**

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో కొనకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఓవైపు రైతులు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు ప్రభుత్వం రైతుల పేరుతో వారోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని సీపీఎం మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు. మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి రోజులు గడుస్తున్నా కొనడం లేదని, దీంతో ఆకాల వర్షాలతో ధాన్యం దెబ్బతిని నష్టపోతున్నారని తెలిపారు. ధాన్యం కొనక, అకాల వర్షాలతో రైతులు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారని, ప్రభుత్వం, అధికారులు రైతులను గాలికొదిలేసి వారి పేరుతో సభలు పెట్టి వారోత్సవాలు నిర్వహించడమేమిటని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో స్థలం లేక రైతులు కల్లాల్లో, రోడ్ల వెంట రాశులు పోశారని, రైతులు అరిగోస పడటం ప్రభుత్వానికి కనిపించడం లేదా అన్నారు. లారీలు రాక, మిల్లర్లు దించుకోక, తరుగు పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, తేమ, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టకుండా ధాన్యం కొనాలని, రైతుల ఖాతాల్లో వెంటనే ధాన్యం డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, రాచకొండ కనకయ్య, బండి రవి, దొండ నాగరాజు, అన్నవరం నారాయణ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక దాడులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే

### బీఆర్ఎస్ జిల్లా నాయకులు బందెల శ్రీను

**ప్రజావారధి/మోత్కూరు**


రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకోవడం సహజమేనని, కానీ వ్యక్తిగత దూషణలు, భౌతిక దాడులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బందెల శ్రీను అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రమంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ చిల్లర రాజకీయాలతో కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ విమర్శలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై



బీజేపీ నాయకులు భౌతిక దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ప్రశ్నించే వారిని దాడులతో భయ పెట్టాలను కోవడం అవివేకమని, రాజకీయాల్లో హింస, కక్షసాధింపులకు తావులేదన్నారు. కేంద్రమంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పని చేయకుండా బీఆర్ఎస్ లీడర్లపై కక్షసాధింపులతో దాడులకు పాల్పడి రాష్ట్రంలో శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ లీడర్లపై వ్యక్తిగత దూషణలు, దాడులకు పాల్పడితే బీఆర్ఎస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరిం చారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ లీడర్లు రైతాంగం, ప్రజా సమస్య లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీస్తుం దని, కాంగ్రెస్, బీజేపీ నాయకులు కేసులు, దాడులు కాకుండా ప్రజల కోసం పని చేయాలన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
శనివారం
09 - 05 - 2026




GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

Lr. No.5608/CMRF-LOC/2026, Dated:06-05-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI CHAMALA KIRAN KUMAR REDDY, MP - BHONGIR, dt.:05-05-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of NILIGONDA RENUKA , D/O NARSAIAH , MOTHKUR, YADADRI BHUVANAGIRI to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**5,00,000/-**(**Rupees Five Lakh Only**) to undergo ANY OTHER AILMENT WHICH REQUIRES ADMISSION AND IMMEDIATE ATTENTION.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

**With best wishes,**

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI CHAMALA KIRAN KUMAR REDDY,
MP - BHONGIR
Copy to:

## నిలిగొండ రేణుక వైద్యం కోసం

# రూ.5 లక్షల ఎల్‌వోసీ మంజూరు

### ఎంపీ చామల ద్వారా మంజూరు చేయించిన కౌన్సిలర్ శ్రీకాంత్

**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డు గడిబజార్‌కు చెందిన నిలిగొండ రేణుక వైద్యం కోసం కౌన్సిలర్ బీసు శ్రీకాంత్‌గౌడ్ రూ.5 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రేణుక గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ పేదరికంతో వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతుండగా ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న కౌన్సిలర్ శ్రీకాంత్ ప్రత్యేక చొరవతో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ద్వారా ఆమె వైద్యం కోసం రూ.5 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందజేశారు. హైదరాబాద్ నిమ్స్‌లో ఆమె మెరుగైన వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీకాంత్ మాట్లాడుతూ



రేణుక మెరుగైన వైద్యం ద్వారా త్వరగా కోలుకోవాలని, ఆ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. నిరుపేద ప్రజలకు కష్టసమయంలో అండగా నిలబడటం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు, సాయం అందేలా కృషి చేస్తామన్నారు. తమ కుటుంబ పరిస్థితి తెలిసి వెంటనే రూ.5 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి, తమకు అండగా నిలిచిన కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్‌కు రేణుక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకువాలి

### తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్




**ప్రజావారధి/శాలిగౌరారం**

గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. శుక్రవారం శాలిగౌరారంలోని స్టేట్ బ్యాంక్ ఎదురుగా చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చలి వేంద్రాన్ని ఎమ్మెల్యే సామేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో నిత్యం మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడం హర్షణీయమన్నారు. ప్రజా సేవకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం, అంబారిపేట సర్పంచులు గుజిలాల్ శేఖర్ బాబు, సుంచు నర్సింహ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్, మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేష్, మార్కెట్ డైరెక్టర్ పడాల రమేష్, నాయకులు కాంచాని నాగరాజు, పెరుమాండ్ల నరేష్, శానాల యుగేందర్ రెడ్డి, పుల్లూరి దేవేందర్, మంగదుడ్ల శ్రీనివాస్, సుల్తాన్ యల్లయ్య, రామచంద్రు, వంగూరి వెంకన్న, కదారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
09 - 05 - 2026

# మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



**ప్రజావారధి/శాలిగౌరారం**

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమమ ధ్యేయంగా పని చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం శాలిగౌరారం రైతు వేదికలో 90 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మహిళల స్వయం ఉపాధి, ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం వారికి రూ.కోట్లలో రుణాలిచ్చి ప్రోత్సహిస్తుందని, ఉచిత బస్సు లాంటి పథకాలు అమలు చేస్తుందని, మహిళల పేరునే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగె నర్సింహ, సింగిల్‌విండో చైర్మన్ తాళ్లూరి మురళి, వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, తహసీల్దార్ మాధవరావు, డీటీ బిట్ల వరప్రసాద్, సర్పంచులు శేఖర్‌బాబు, చాడ కవిత, వంగూరి కవిత, నరిగె యాదయ్య, నాయకులు చాడ సురేష్ రెడ్డి, భూపతి అంజయ్య, బొల్లికొండ గణేష్, పెరుమాండ్ల నరేష్, పుల్లూరి దేవేందర్, ననుబోతు అంజయ్య, యుగేంధర్ రెడ్డి, పడాల రమేష్, మంగదుడ్ల శ్రీనివాస్, ఆర్ఐ మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అడ్లూర్ సర్పంచ్ కట్ట లక్ష్మీవెంకటరెడ్డి లారీల సమస్య లేకుండా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే సామేల్‌కు వినతిపత్రం అందజేశారు.

తెలంగాణ ప్రజావారధి
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
09 - 05 - 2026



# ఎమ్మెల్యే సామేల్‌పై
# అసత్య ఆరోపణలు చేస్తే సహించం

## యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్

- ఎమ్మెల్యే పిలిచి మాట్లాడితే..సంస్కారం లేకుండా మాట్లాడటం సరికాదు
- దొంగలకు ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి లేదు

**ప్రజావారధి/మోత్కూరు**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌పై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితబంధు విషయంలో మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ చెంచాలు, కొందరు ఊసరవెల్లులు ఎమ్మెల్యే సామేల్‌ను బద్నాం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 254 మందిలో ఎంత మంది అర్హులైన లబ్ధిదారులు ఉన్నారో అంబేద్కర్ సాక్షిగా చర్చకు సిద్ధమన్నారు. బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకున్న వారికి తప్ప సామాన్య దళితులకు దళితబంధు వచ్చారా అని ప్రశ్నించారు. దళితబంధు విషయంలో కొందరు యువకులను తమ్ముళ్లు అని పిలిచి ఎమ్మెల్యే మాట్లాడితే కొందరు సంస్కారం లేకుండా ఎమ్మెల్యే పట్ల అనుచితంగా ప్రవర్తించడం దుర్మార్గమన్నారు. ముశిపట్ల గ్రామంలో బిట్ కాయిన్, మైక్రో ఫైనాన్స్ పేరుతో దళితుల నుండి లక్షల రూపాయలు వసూలు చేసి హైదరాబాద్‌కు పారిపోయి ఊళ్లో మొఖం చూపించలేక తప్పించుక తిరుగుతున్నోడు కూడా ఎమ్మెల్యే గురించి మాట్లాడటం సిగ్గుచేటని, దొంగలకు ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి ఎక్కడిదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విమర్శించే హక్కు బీఆర్ఎస్ దొంగల ముఠాకు లేదన్నారు. మీ దొంగల ముఠాకు కాంగ్రెస్ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎమ్మెల్యే సామేల్‌పై మాట్లాడే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని, లేనిపక్షంలో తగిన శాస్తి చేస్తామని ఖబడ్దార్ అని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు గడ్డం లక్ష్మయ్య, కందుకూరి మురళి, చిప్పలపల్లి స్వామి, కందుకూరి నర్సింహ, గడ్డం రమేష్, బుశిపాక సత్తయ్య, జంగ సోమరాజు ఆయన వెంట ఉన్నారు.